శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౪.] రాజమహేంద్రవరము. జయసంవత్సర ఫాల్గుణమాసము. [సంచిక. ౯.

కృతివిమర్శనము.

ప్రణయమహిమ. నంబూరి తిరునారాయణస్వామి గారిచే రచియింపఁబడినది వెల ౦—౮—౦.

'సుబ్బరావు' లేక 'ప్రణయమహిమ' అను వచనప్రబంధము యొక్క పూర్వభాగము మా కార్యస్థానము చేరినది. ఈ గ్రంథము చెన్నపట్టణపు క్రైస్తవకళాశాలలో విద్యార్థియగు నంబూరి తిరునారాయణస్వామిగారిచే రచియింపఁబడినది. శైలి సులభమయి సర్వజన సామాన్య గ్రాహ్యమైయున్నది. కథయు మనోహరమై యున్నది. ఇందలి కథ యేమనఁగా సుబ్బరావు అను పిల్లవాఁడు తోడిబాలకులతోఁ గూడి చెడు సహవాసములఁబడి తప్పుత్రోవలఁ దిరిగి తుదకు బుద్ధి తెచ్చుకొని ప్రియమిత్రుఁడగు కృష్ణరావుయొక్క బోధనమహిమచే మంచిమార్గమవలంబించి ఘనతకెక్కుట. సజ్జన సాంగత్యమువలనఁ గలుగు లాభములును, దుర్జన మైత్రివలనఁ బాటిల్లు కీడులును చక్కఁగ వర్ణింపఁబడినవి. సుఖదురాచారములవలన సంభవించు నష్టములును కులాచార సంస్కరణ మావశ్యకమని తెలుపుడుచేయు సంగతులును స్పష్టముగా విశదీకరింపఁబడియున్నవి. ఈ గ్రంథము జనోపయుక్తమనుట కొంకితయు సంశయము లేదు. వలయువారు గ్రంథకర్తగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

సీతాపరిణయము. కోపల్లి వెంకటరమణారావు పంతులుగారిచే రచియింపఁబడినది. వెల ఆఱు అణాలు.

ప్రస్తుతము ఒంగోలు పట్టణవాస్తవ్యులైన మ-రా-శ్రీ, కోపల్లి - వెంకటరమణారావు పంతులవారిచే రచింపఁబడిన సీతాపరిణయ నాటకము మే మందుకొని మిగుల సంతసిలినాము. ఈ నాటక మేభాషనుండియు నాంధ్రీకరణము కాదు. 'విశ్వామిత్ర యాగసంరక్షణారంభమునుండి జానకీవివాహపర్యంతము' రామాయణకథ ననుసరించి నూతనముగా విరచింపఁబడిన నాటకము. ఈ గ్రంథకర్త ప్రస్తుత మొంగోలు నివాసస్థు

సంతతమ్ముబ్బురంబగు నిశాసమయంబులఁ దైలపూరవం
తయులేని దీపములె యానలపర్వతమందు నారయన్. ౧౦.

వి—గీ. అన్నగేంద్రము పైఁగిరాతాధిపతులు । పొదలఁబొదలుచును సతులఁగదియనైదురు
వేళరేల మహౌషధుల్ వెలుఁగుచుండఁ । దైల విరహిత దీపవితానమగుచు.

P. V. G.

పౌరుషదౌర్బల్యము.

గీ. అబలుఁడును జలచిత్తుండు నరయనరుఁడు । కష్టపడి మదిఁగామించి కడఁగినేఁడు
వ్యూహమొక్కటిపన్ని యావ్యూహమాతఁ । డలిగి విచ్చేడువాఁడను నుమ్మకటరేవు.

గీ. అలయధర్మము చచ్చెనో యనఁగనారి । లాగియేడ్తైజనతఁడు దలంపధర్మ
మెక్కుడునుగాని నారిహరింపమోహ । మడఁగిధర్మమధర్మమ కదుఁజెలంగు. ౨.

గీ. వాని ఋజుమార్గమున కడ్డపడఁగ శత్రు । షట్కమందున నొక్కఁడు సదుచూచు
చుండునద్దాన ధర్మరతుండయయ్యు । భోగవశుఁడగు నిర్మలబుద్ధిపోయి. ౩

గీ. దీననేర్పరి యగువాని దైన్యహృదయ । మెల్లనవగుణయుతమంచుఁ దెల్లమయ్యె
జిహ్వతోఁ వాఁడు కాదని చెప్పెనేని । యిది నిజంబంచు మదిఁదాన నెఱుఁగుఁజమ్మి.

ఆ. చిరశరీరయాత్ర చేయ వలయువాఁడు । తనకువచ్చునిదుము గనఁగలేని
వాఁడు దైవబలము వడయనేరనిఖాఁచు । నరుఁడు తనబలమ్ము నమ్మువమ్ము. ౫.

గీ. దూరతీరమ్ముఁ జేరఁగాఁ గోరవార్ధి । నోడనరవఁ గోలలు మాత్రమోపలేవు
తాను బూరింపవలె జగత్ప్రాణుఁడోడ । చావయటుగాక మానిని శ్రమమువ్యర్థము.

కృతజ్ఞత.

గీ. మింట ధగధగసూర్యుండు మెఱయును దిన । మందు నలమింట నల్లపూసంతనల్ల
మచ్చగల్గెనే భారపు మానసులల । నల్లమది నిల్పి దూషింతురల్లదినము. ౧.

గీ. కన్నుకంటికిఁ కింత్తైనఁ గానఁబడని । కటికచీకటి యెల్లెడఁ గలుగుదుర్ది
నమున మెఱుమొక్కటియ గగనమున మెఱయ । నతకృతజ్ఞులు భూషింతురల్లదినము.

గీ. మేర మేడలు మిద్దెలు నధికముగను । గలిగి గర్వించి సంతృప్తి గానలేక
కటకటా జీవితంబింత కష్టమగునె । యనుచు విధిదూరు దుర్జనులవనిఁగలరు. ౩.

గీ. పూరిగుడిసెలోనఁ గాపురముచేయు । చింతమేల్ సేయునే ప్రేమమొసఁగమనకు
దేవుఁడంచును మదిలోనఁ దృప్తిమిగులఁ । గలిగి వర్తించు నతికృతజ్ఞులునుగలరు. ౪.

392 తాడూరి- లక్ష్మీనరసింహరావు.

లైనను, ఆంధ్రభాషావధూటికిఁ బుట్టినింటివంకవారే యైనట్లు వారు వ్రాసిన పీఠికయచే గాన్పించుచున్నది. శైలిమృదువై మధురమై యున్నది. పాకము ద్రాక్షాపాకమని చెప్పందగును. అన్వయ కాఠిన్యము లేక శయ్య రసవంతమైయున్నది. పంతులవారి కవనధోరణి నుదాహరించుటకయి కొన్ని పద్యముల నీక్రిందఁ బొందుపఱచుచున్నాము.

మ. ప్రళయాభీలమహాగ్నివోలె జగముల్ భస్మంబుగాఁ జేయనో?
లలితోత్తుంగ మహీధ్రశృంగముల లీలం దెచ్చి బుత్తెగ్గఁగాఁ
బులఁ జెండాడనో? హేమకుండమునఁ బయఃపూర్ణంబుఁ గావింపనో
బలిమిం దేవతలగ్గపడ్డఁ గ్రతువుం బ్రధ్వస్తముం జేయనో?— ప్ర. అం.

చ. కువలయనేత్రలాదరణకుం బగువారలు; గాక యొప్పదే
నవసుకుమారి, చంచలయు నైనతలోదరియందు నద్దిరే
నవమణి గర్గ్గనేని నిది యద్భుతము కాదని తెల్పఁగాకయో
శివ! శివ! గౌతముండు తన చేడియ నిట్లు వృథా శపించునే!— ద్వి. అం.

ఉ. కూయఁదొడంగె ద్రావ్యముగఁ గోయిలగుంపు కలస్వనంబులోఁ;
దోయజగర్భము ల్విడిచి తుమ్మెదలుం గుసుమాసవప్రపా
నాయతబుద్ధి ఝమ్మని విహారము సల్పులతాగృహంబులన్;
హాయిగఁ బద్మగంధమిళితానిలము ల్పయి వీచుచుండెఁగన్.— తృ. అం.

చ. సిరులె ప్రధానమంచుఁ ధనమత్తములం దలపోయుచుండి ము
ష్కరులయి తెల్విలేని యధికారులపాలయి, "పొట్టకూటికై
పరుల నుతింపనాయె భగవంతుఁడ! యెన్నటికీ భవాంబుధిన్
దరిఁగనఁజేతు" వం చనిరతంబును జింతిలుచుం గృశించెదన్.— చ. అం.

ఉ. ఓనళినాప్తవంశకలశోదధిపూర్ణసుచంద్ర! యింకపై
బానస, బాలికామణి, సమానుష సద్గుణశీల, మత్సఖిన్
జానకి దీనిసీగురుల సన్నిధి నిస్సహధర్మచారిణిం
గానిదె నీకొసంగితిని గైకొనుమా కడుమా సుఖంబులన్.— పం. అం.

తృతీయ, చతుర్థాంకములయందలి కథమిగుల మనోహరమైయున్నది. వలయువారలు గ్రంథకర్తగారికి వ్రాసి పొత్తములఁ దెప్పించుకొనవలెను.

A. S.

F. A. TELUGU TEXT BOOK FOR 1896 — చెన్నపురి లాకాలేజి లేఖకులైన మ-రా-శ్రీ, ఓ. ఆర్. కే. వెంకటకృష్ణయ్యగారిచే ప్రకటింపఁబడుచున్న ౧౮౯౬వ సంవత్సరపు ప్రథమశాస్త్ర పరీక్షా పఠనీయగ్రంథములలో మొదటిభాగము

మా కార్యస్థానము చేరినది. ఇందు రామరాజీయమును, రుక్మిణీపరిణయము మొకటి రెండాశ్వాసములును గ్రంథకర్తల చరిత్రములను దెలుపు చక్కని పీఠికలతోఁ బ్రకటింపఁబడియున్నవి. ఇదివఱకు ముద్రింపఁబడిన గ్రంథములకంటె నీపుస్తకమునఁ గొన్ని మార్పులు చేయఁబడియున్నవి; రుక్మిణీపరిణయములోని యశ్లీలములైన పద్యములును పద్యభాగములును జక్కఁగ విడిచిపెట్టఁబడినవి. ఇందున్న పీఠికావిమర్శనముబట్టి చూడఁగా విద్యార్థులకు నుపయుక్తములగు నంశములతో టిప్పణములు చక్కఁగా నుండునని యూహింపఁదగియున్నది. ఈభాగమును బ్రత్యేకముగాఁ గొనువారు రు ౨—౦—౦ ఇయ్యవలెను; తక్కిన రెండుభాగముల కొక్కొక్కదాని కొక్కొక్కరూపాయి యియ్యవలెను. అన్నిభాగములకు నొక్కసారిగా ముందుగానే సొమ్మిచ్చువారికి రు ౩—౦—౦ లకే అన్నిభాగములును లభించును. తక్కినభాగములనుగూడ శీఘ్రముగానే ప్రచురింతురని నమ్ముచున్నాము.

వేశ్యావిగర్హణ చంపకమాలిక.

---

౧. అలఘుమనీషులార! కరుణాకరసోదరులార! నానుడీ
జాలకన సేయకాదరణఁ జూపి వినందగు; రోసెలంములన్
గలసి, గృహంబువీడి, కులకాంతల దిక్కులపాలుసేసి, బం
ధులవిడనాడి, రాసిరికి దూరముగాఁజని, చెంబుగింబు గి
౨. న్నలఁ దెగనమ్మి, నిల్చుటకు నీడయుఁగానక మూలఁగూలి, యూ
కలిఁగొని, తిండిలేక, యుఱకాసయునన్ దమచేత లేక, లో
కుల నగుబాటులంబడి, యగోచరవృత్తిఁ జరించి, గొప్పయు
ప్పులఁబడి, మందులేని రుజముల్ దెలఁ గట్టఁగఁ గోసి కోసి, చిం
౩ తిల వృథగాదె? వారసుదతీజన మాయలవిన్నఁ జిన్నపె
ద్దలు కడుసోయభావమునఁ దప్పకచూతురటంచు నమ్మి వా
రల వివరింతునెట్లనఁగ—దట్టిశిఖాదుల పొందుఁగోరి సం
గలఁదెలి వేల్పులన్ పొడిగి సన్నుతివేములఁ దాల్చి టీకుటా
౪. కులఁ దిరుగాడు గ్రోవరులఁ గొంటెతనాన గ్రహించు వేడ్కతో
జెలగలనీరఁ గట్టి, కనుపించియుఁ గానని బొట్టుఁ బెట్టి, మై
కలపములంది, కైక నుసగంబు చనుంగవ గానఁగట్టి, చె
క్కులసవరించి, కన్గవకుఁ గోమలకజ్జలరేఖలుంచి, వే

౫. నలిఘుటిరియించి, ఘూషలననంతముగాఁ దిగఁదాల్చి, మోవి త
మ్మలమున నెత్తురారఁ దనమవ్వపు నవ్వుల నీటు గుల్కుమా
టల నఱగంటిచూపుల దిటంబతిడగ్గరునీటు కానిలో
పలియరఁజేర్చి, గానము సెపంబునఁ దంబురఁజేతఁబూని, బో

౬. వలిలోకకొన్నిటన్ విటుసెబాషులనందు, యదంతమాని, వా
కిలి గడెవేసి, వంచనపుఁ గ్రీడలనాయకు గోడఁజేసి, బాం
కులకని బొంకి, దానఁ దనకోరిక ఏరికెలెత్తఁగాంచి, మా
యల శాకకొన్నిపన్ని, తనయందమచందము మెచ్చునట్లు మం

౭. దులవిడె మందఁజేసి, మదనుండనియాతనిఁ గొంతమెచ్చి, బం
ధులఁ గులకాంతలన్ వదలఁ దచ్చపుబుద్ధులనేర్పి, వానివా
సలవశుఁజేసి, యున్న సిరి సర్వముగర్వము లోనుగాఁగ దోం
గిలి, గిలిగింతలన్ వగలఁ గింకరుగానొనరించి, తన్నునే

౮. వలఁ బరితృప్తుఁజేయు పనివానిగఁ జేకొని, వానియిల్లువా
కిలిఁ దెగనమ్మఁజేసి, రతికిన్ మతిఁదార్చి, తలంతనవ్వి, న
వ్వులమడిమోమలోఁగసరి, పువ్వులవింటి దొకాన నిన్నునేఁ
దోలఁగనటించుఁజెప్పి, తనతోఁ దమజాతులనీతిఁదిట్టునిఁ

౯. గలసమయంబునన్; కలిమికాలముతప్పిన రోసి, కొంతమం
దుల మతిఁగొంతమేహముల దుర్భరజాడ్యము లంటఁబెట్టి, ము
ప్పలఁబడఁద్రోప్పి, యిట్టివలఁబొమ్మను; నింతియకాదె వేశ్యకున్
గలపెరిమంబు? కాన, వెలకాంతల సజ్జనులారమానుఁడీ!

ఆదిపూడి - గోపాలశాస్త్రి.

పుష్పము.

ద్విపద. మాలతల్ ఫలదముల్ మహిలోనటంచుఁ
జాలనాసలఁ గొల్పు చక్కనిపువ్వు
లార కారణమేమి యక్కటగాలి
యూరీతిఁ బోవంగ నింతవేగంబ?
నిన్నగాకయ మొన్న నిక్కంబుమీరు
పన్నుగాఁ బుట్టిన వారలుగారె?